Follow: @ANNTELUGU

12-08-2026

# మహా పత్రిక

ANN తెలుగు

బుధవారం, హైదరాబాద్ సంపుటి- 23 సంచిక- 219 పేజీలు-08 వెల-రూ.1

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM



## సింగర్ రాహుల్ సిప్లిగంజ్‌పై కేసు నమోదు

**విశాఖపట్నం, మహా :** బిగ్‌బాస్ విజేత, ప్రముఖ గాయకుడు రాహుల్ సిప్లిగంజ్ తోపాటు మరో 15 మందిపై విశాఖపట్నంలోని ఎంవీపీ కాలనీ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదయింది. రాహుల్ సిప్లిగంజ్ బావమరిది పెళ్లి పేరుతో తనను మోసం చేశాడంటూ ఓ యువతి ఎంవీపీ కాలనీ పోలీసులను ఆశ్రయించింది. ఈ నేపథ్యంలో వారిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసును మహిళా పోలీస్ స్టేషన్‌కు ఎంవీపీ కాలనీ పోలీసులు బదిలీ చేశారు. రాహుల్ సిప్లిగంజ్ బావమరిది కర్వారపు రాహుల్ రెడ్డిపై బాధితురాలు తీవ్ర ఆరోపణలు చేశారు. వివాహం చేసుకుంటానని నమ్మించి తనను శారీరకంగా వాడుకొని మోసం చేశాడని ఆ ఫిర్యాదులో స్పష్టం చేశారు. అలాగే బెదిరింపులు, పరువు నష్టం, దొంగతనంతోపాటు తన ప్రాణాలకు ముప్పు పొంచి ఉందంటూ ఆ ఫిర్యాదులో యువతి పేర్కొంది. ఇక ఈ కేసులో ప్రముఖ అడ్వకేట్ గీతా ప్రసన్న చందన, ఆమె భర్త శివ నారాయణ, జర్నలిస్టులు నరేష్, ఉదయ్, సాయిరాంతోపాటు సువర్ణ, హరిణ్య రెడ్డి, కార్తీక్, కేఆర్ రెడ్డిలపై కూడా కేసు నమోదు చేశారు. మరోవైపు 2026 మార్చి 10వ తేదీన కేవలం రాహుల్ రెడ్డిపై మాత్రమే నగర పోలీస్ కమిషనర్‌కు యువతి ఫిర్యాదు చేసింది. దాదాపు మూడు నెలల తర్వాత జూన్ 11వ తేదీన మరో 11 మంది పేర్లను చేర్చుతూ రెండో ఫిర్యాదు యువతి ఇచ్చింది. రాహుల్ రెడ్డి నుంచి బాధితురాలు రూ. కోటి డిమాండ్ నెరవేరక పోవడంతోనే ఈ ఫిర్యాదు చేశారంటూ ఆరోపణలు వెల్లువెత్తాయి. మూడు నెలల్లో నిందితుల సంఖ్య పెరగడంతోపాటు ప్రముఖుల పేర్లు వినిపించడంతో.. పోలీస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

02

**టాప్ న్యూస్**




### కోకాపేటలో ట్రంప్ టవర్స్

- 65 అంతస్తులతో భవంతి .. పెంట్ హౌస్ ధర రూ.62 కోట్లు
- భూమిపూజకు డొనాల్డ్ ట్రంప్ కుటుంబసభ్యులు

04

### నేను అమ్ముడు పోలేదు

- మంత్రులు ఫోన్‌లు ఎత్తడం లేదు
- మాజీ స్పీకర్ పోచారం నిర్వేదం



02

### డ్రామాలొద్దు.. పని చూసుకో

- త్రిష వరుస పోస్టులు
- మంచిగా ఉండండి.. మంచే చేయండి అంటూ హితవు
- ఉదయ్ నిధికి ఇన్ డైరెక్ట్ వార్నింగ్



02

# ఓల్డ్ సిటీ మెట్రో పనుల్లో వేగం పెంచండి





**వీలైనంత త్వరగా టెండర్ ప్రక్రియ ప్రారంభించాలి**



### రద్దీకి అనుగుణంగా కొత్త కోచ్‌లు కొనుగోలు చేయాలి

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, మహా :** హైదరాబాద్ మెట్రోరైలు రెండో దశలో భాగంగా పాతబస్తీ మెట్రో పనుల్లో వేగం పెంచాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ పై సీఎం ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పాతబస్తీ మెట్రో పనులపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు 7.5 కి.మీ పొడవునా రోడ్డు విస్తరణ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఈ కారిడార్ లో మెట్రో

మిగతా 2వ పేజీలో



# ఇంత నిర్లక్ష్యమా..?

### ఇరిగేషన్ అధికారుల కనుసన్నల్లోనే నాలా ఆక్రమణలు!

**రాత్రింబవళ్లు యథేచ్ఛగా కొనసాగుతున్న నిర్మాణ పనులు ...!**

- ఫిర్యాదులు అందుతున్నా చర్యలు శూన్యం...!
- ఇరిగేషన్ అధికారుల హామీలు ఏమయ్యాయి..?
- హైడ్రా బుల్డోజర్లు ఎక్కడ..?
- పర్మిషన్లు రద్దు చేయాలంటూ వరద బాధితుల డిమాండ్...!

02

పోచారం డివిజన్ జోడిమెట్లలోని నాడెం చెరువు నాలాపై అక్రమ నిర్మాణాల వ్యవహారంలో అధికారుల నిర్లక్ష్యం పరాకాష్టకు చేరింది. కొంతమంది బిల్డర్లు నిబంధనలను తుంగలో తొక్కి నాలాను నిలువునా మింగేస్తున్నా.. ఇరిగేషన్ అధికారులు కళ్లున్నా కబోదుల్లా వ్యవహరిస్తుండటంపై స్థానికులు మండిపడుతున్నారు. 'మహా' దినపత్రిక బరితెగించిన అక్రమాలను సాక్ష్యాలతో సహా బట్టబయలు చేసినప్పటికీ, క్షేత్రస్థాయిలో ఎలాంటి చలనం లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటామని ఇరిగేషన్ డిఈఈ ఆంజనేయులు స్పష్టం చేసినప్పటికీ.. ఆ మాటలకు భిన్నంగా రాత్రింబవళ్లు యథేచ్ఛగా నిర్మాణ పనులు కొనసాగుతుండటం అధికారుల తీరుపై బహిరంగ విమర్శలు యక్తమవుతున్నాయి. నాలాపై అక్రమ నిర్మాణాలు జరుగుతున్న విషయం అధికారుల దృష్టికి వెళ్లినప్పటికీ, నిర్మాణ పనులు మాత్రం ఆగకపోవడం గమనార్హం. పగలు మాత్రమే కాదు.. రాత్రివేళల్లోనూ పనులు కొనసాగుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పనులను నిలిపివేయాల్సి ఉన్నా, ఇప్పటివరకు ఆశించిన స్థాయిలో చర్యలు లేకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### 3.43 కోట్ల మందికి 'స్మార్ట్' ఆహార భద్రత

- ఆగస్టు 15న సంగారెడ్డి నుంచి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి సీఎం రేవంత్ శ్రీకారం
- రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో ఏకకాలంలో కార్యక్రమాలు
- 1.06 కోట్ల కార్డులు.. ప్రతి లబ్ధిదారుడికి నెలకు 6 కిలోల ఉచిత సన్నబియ్యం
- 2025 జనవరి 26 నుంచి కొత్తగా 16.32 లక్షల ఆహార భద్రత కార్డులు
- ఏర్పాట్లపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష

04



### బడ్జెట్ కాదు

**కంటెంటే సినిమాకు అసలైన బలం.**

- కోట్ల రూపాయలు ఖర్చు పెట్టినంత మాత్రాన పెద్ద సినిమా కాదు.
- నిర్మాత పెట్టే ప్రతి పైసాకు విలువ ఇవ్వాలి.
- మెగాస్టార్ చిరంజీవి

08



### సంగారెడ్డి జిల్లాలో రోడ్డు ప్రమాదం .. ఏడుగురి మృతి

04



### ఔషాపూర్‌లో భారీ షెడ్డు నిర్మాణం...!

02

**కన్వెన్షన్ హాలా ..? 20 గదుల హోటలా..?**

- కేడీఆర్ కన్వెన్షన్ అనుమతులపై వెల్లువెత్తుతున్న సందేహాలు..!
- హెచ్ఎండీఏ పత్రాల్లో భిన్న వివరాలు...!
- అనుమతులు ఒకలా.. నిర్మాణం మరోలా..?
- సెట్‌బ్యాక్‌లు లేకుండా నిర్మాణాలు..?
- ఫైనల్ బిల్డింగ్ పర్మిషన్ లేకుండానే నిర్మాణ పనులు..!
- క్షేత్రస్థాయిలో హెచ్ఎండిఏ పర్యవేక్షణ ఏది ...!

### ఏపీలో తల్లీబిడ్డల సురక్షిత ప్రయాణానికి కొత్త శకం

- 300 ఆధునిక తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాల ప్రారంభం

04





# కోకాపేటలో ట్రంప్ టవర్స్

**హైదరాబాద్, మహా :** హైదరాబాద్‌లో మరో అతిపెద్ద రియల్ ఎస్టేట్ ప్రాజెక్ట్ ప్రారంభం కాబోతోంది. కోకాపేటలోని గోల్డెన్ మైల్ రోడ్డులో ట్రంప్ టవర్స్ ఏర్పాటు కానున్నాయి. ట్రంప్ ఆర్గనైజేషన్, ట్రిబెకా డెవలపర్స్, ఐరా రియాల్టీ సంస్థలు సంయుక్తంగా వీటి నిర్మాణ బాధ్యతలు చేపట్టనున్నాయి. మొత్తం 65 అంతస్తులతో రెండు టవర్ల నిర్మాణం జరగనుంది. అతి ఖరీదైన 450 ఫ్లాట్లు ఉండనున్నాయి. ట్రంప్ టవర్స్‌కు ఇప్పటికే రెరా అనుమతులు ఇచ్చింది. ఈ టవర్ల ఎత్తు 240 మీటర్లు ఉంటుంది. ఇవి దక్షిణ భారతదేశంలోనే అత్యంత ఎత్తయిన టవర్లుగానూ, భారతదేశంలోనే అత్యంత ఎత్తయిన ట్రంప్ టవర్లుగానూ నిలవనున్నాయి. దీనికి సంబంధించి త్వరలో జరిగే భూమి పూజకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కుటుంబ సభ్యులు హాజరుకానున్నారు. మూడేళ్లలో నిర్మాణాన్ని పూర్తి చేస్తామని ట్రిబెకా డెవలపర్స్, ఐరా రియాల్టీ సంస్థలు వెల్లడించాయి. ముంబయికి చెందిన ట్రిబెకా డెవలపర్ ట్రంప్ బ్రాండ్‌తో నిర్మాణాలు చేపడుతోంది. ట్రంప్ టవర్స్ పేరుతో దేశంలో ఇప్పటికే 8 ప్రాజెక్టులు ప్రకటించింది. పుణె, ముంబయి, కోల్‌కతా, గురుగ్రామ్‌లో నాలుగు ప్రాజెక్టులను పూర్తి చేసింది. దక్షిణ భారతంలో తొలిసారిగా హైదరాబాద్‌లో ట్రంప్ టవర్స్‌ను నిర్మించబోతోంది.

**ఒక పెంట్ హౌస్ రూ.62 కోట్లు**

హైదరాబాద్‌లో ఒక ప్రాజెక్ట్ చేపట్టాలని తాము ఎప్పటి నుంచో అనుకుంటున్నామని, అది ఇప్పటికి సాకారమవుతోందని ట్రిబెకా డెవలపర్ వ్యవస్థాపకుడు కల్పేశ్ మెహతా పేర్కొన్నారు. భూమి ధర మినహాయిస్తే ఈ ప్రాజెక్టుకు రూ.1700 1800 కోట్లు ఖర్చవుతుందని పేర్కొన్నారు. విక్రయం ద్వారా రూ.3500 కోట్ల నుంచి రూ.4200 కోట్ల మేర ఆదాయం సమకూరొచ్చని పేర్కొన్నారు. ఇందులో పెంట్ హౌస్‌ను గరిష్ఠంగా రూ.62 కోట్లకు విక్రయించినట్లు వెల్లడించారు. "ఈ ప్రాజెక్టు మొత్తం నాలుగు ఎకరాల్లో చేస్తున్నాం. 22 లక్షల స్క్వేర్ ఫీట్ ఇది. మొత్తం 65 అంతస్తుల్లో 450 ఫ్లాట్లు ఉంటాయి. పైకి వెళ్లేకొద్దీ సైజ్ పెరుగుతుంది. కొన్ని పెంట్ హౌస్‌లు 12 వేల నుంచి 30 వేల స్క్వేర్ ఫీట్ ఉంటుంది. 30 వేల స్క్వేర్ ఫీట్ పెంట్ హౌస్‌ను ఒక ఫ్యామిలీ రూ.62 కోట్లకు కొన్నది. రూ.50 కోట్ల నుంచి రూ.60 కోట్లకు అపార్ట్మెంట్ అమ్మే స్థాయికి హైదరాబాద్ వచ్చింది" అని ఐరా రియాల్టీ ఎండీ నర్సిరెడ్డి అన్నారు.

## నేను అమ్ముడుపోలేదు

**కామారెడ్డి, మహా :** ప్రస్తుతం కాంగ్రెస్‌లో ఉన్న తెలంగాణ మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఒకవైపు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పట్ల విధేయత చూపిస్తూనే, ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో తనకు ఎదురవుతున్న ఇబ్బందులపై ఆయన పశ్చాత్తాప వ్యాఖ్యలు చేశారు. కామారెడ్డి బీర్కూర్ మండలం మంజీరా నది చెక్ డ్యాం వద్ద తన అనుచరులతో కలిసి పోచారం శ్రీనివాసరెడ్డి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. దీనిలో భాగంగా పార్టీ ఎందుకు మారాల్సి వచ్చిందో కార్యకర్తలకు వివరించారు. 'మంత్రి పదవి కోసమో, డబ్బుల కోసమో పార్టీ మారలేదు. కేసీఆర్‌ను మోసం చేసి పార్టీ మారడం ఇష్టం లేదని చెప్పాను. కండువా కప్పుకుంటే నియోజకవర్గ అభివృద్ధికి నిధులు ఇస్తామంటే తప్పని పరిస్థితుల్లో కండువా కప్పుకున్నా. 6 నెలల్లో పెండింగ్ పనులను పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. సీఎం చెప్పినా మంత్రులు నా ఫోన్ ఎత్తడం లేదు. నేను అమ్ముడు పోలేదు, నియోజకవర్గ అభివృద్ధి కోసం కండువా కప్పుకున్నాను. పాత కాంగ్రెస్ నాయకులు నేను రావడాన్ని స్వాగతించారు. బీఆర్ఎస్ కార్యకర్తలు 90 శాతం మంది నాతో వచ్చారు. ఇదంతా నియోజకవర్గం అభివృద్ధి కోసమే. కేసీఆర్‌ను మోసం చేయాలనుకోలేదు. అన్నం పెట్టిన వాళ్లను ఎప్పుడూ మర్చిపోను. కేసీఆర్ హయాంలోనే నియోజకవర్గం అభివృద్ధి జరిగింది. ఇప్పుడు నిధులు అడుగుతుంటే ఎవరూ స్పందించడం లేదు' అని పేర్కొన్నారు.

## ఓల్డ్ సిటీ మెట్రో పనుల్లో వేగం పెంచండి

(మొదటి పేజీ తరువాయి)

పనులకు సంబంధించి టెండర్ ప్రక్రియను మొదలు పెట్టాలని తెలిపారు. మెట్రో విస్తరణకు సంబంధించి పెండింగ్ లో ఉన్న భూ సేకరణ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సూచించారు. హైదరాబాద్ మెట్రోకు రోజురోజుకు రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో రద్దీకి అనుగుణంగా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రయాణీకుల రద్దీకి తగినట్టుగా మెట్రో రైల్‌కు అదనపు బోగీలను జత చేయాలని సూచించారు. ఇందుకు సంబంధించి మెట్రో రైల్ కోచెస్ ను కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మెట్రో ఫేజ్ 2 లో భాగంగా ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు 7.5 కి.మీ కారిడార్ కోసం ప్రస్తుత టెక్నాలజీపై ఢిల్లీ మెట్రోను సంప్రదించి అవసరమైన సలహాలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు.


**డిసెంబర్ లో ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్**

డిసెంబర్ లో నిర్వహించ తలపెట్టిన ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ కు సంబంధించి ముందస్తు ఏర్పాట్లపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు పలు సూచనలు చేశారు. సమ్మిట్ నిర్వహణకు ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించి ఏర్పాట్లకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. వ్యాపార రంగంలో వివిధ సెక్టార్లలో గుర్తింపు పొందిన ప్రముఖులను సమ్మిట్ లో సన్మానించేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ముఖ్యంగా తెలంగాణలో పెట్టుబడులను ఆకర్షించేలా అంతర్జాతీయ ప్రమాణాలతో సమ్మిట్ ఏర్పాట్లు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. గత ఏడాది నిర్వహించిన సమ్మిట్ లో రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులు, పురోగతికి సంబంధించి పూర్తి వివరాలను నివేదించాలని ఆదేశించారు. పెట్టుబడుల్లో మరింత పురోగతి సాధించేందుకు అవసరమైన ప్రణాళికలను తయారు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, ప్రభుత్వ సలహాదారులు రామకృష్ణారావు, ఎన్వీఎస్ రెడ్డి, మెట్రో రైల్ ఎండీ సర్ఫరాజ్ అహ్మద్, అదనపు ఎండీ అజిత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఇంత నిర్లక్ష్యమా..?

**మహా, సిటీ బ్యూరో :** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్, ఘట్కేసర్ సర్కిల్, పోచారం డివిజన్ జోడిమెట్ల చౌరస్తాలో నాడెం చెరువు నాలాపై కొనసాగుతున్న నిర్మాణాల వ్యవహారంలో అధికారుల నిర్లక్ష్యం మరోసారి చర్చనీయాంశంగా మారింది. నాలా ఆక్రమణలు, నిర్మాణాలపై స్థానికుల నుంచి వరుసగా ఫిర్యాదులు వస్తున్నా.. సంబంధిత శాఖలు ఇప్పటివరకు కఠిన చర్యలు తీసుకోకపోవడంపై బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రకృతి ప్రసాదించిన వరద కాలువలను రక్షించాల్సిన బాధ్యతను పూర్తిగా విస్మరించి, అక్రమార్కుల కాసుల కక్కుర్తికి ఇరిగేషన్, మున్సిపల్, టౌన్ ప్లానింగ్ అధికారులు నిలువునా వత్తాసు పలుకుతున్నారని వారు వాపోతున్నారు. నిబంధనల ప్రకారం నాలాలకు ఇరువైపులా కచ్చితంగా బఫర్ జోన్ వదిలిపెట్టాలి. కానీ, ఇక్కడ ఏకంగా నాలా గర్భాన్నే మింగేస్తూ, ప్రవాహ మార్గాన్ని మళ్ళించి బహుళ అంతస్తుల వాణిజ్య సముదాయాలు వెలుస్తుండటం గమనార్హం. పత్రికల్లో వార్తలు వస్తున్నా, సంబంధిత శాఖలకు ఫిర్యాదులు వెళువెత్తినా ఏ ఒక్క అధికారీ అటువైపు కన్నెత్తి చూడకపోవడం వెనుక ఉన్న లోపాయికారీ ఒప్పందాలు ఏమిటో అందరికీ అర్థమవుతూనే ఉంది. పైకి పారదర్శకత, నిజాయితీ అంటూ ఉపన్యాసాలు దంచే ఇరిగేషన్ శాఖ పెద్దల కనుసన్నల్లోనే ఈ నాలాలపై అక్రమ నిర్మాణాలు నిరాటంకంగా జరుగుతున్నాయని లంచాల మత్తులో జోగుతున్న అధికార గణం, బిల్డర్ల అక్రమ సామ్రాజ్య విస్తరణకు పరోక్షంగా పూర్తి రక్షణ కల్పిస్తోందని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.









**రాత్రింబవళ్లు.. యుద్ధప్రాతిపదికన అక్రమ నిర్మాణాలు!**

పత్రికా కథనాలతో ఎక్కడ తమ అక్రమ కట్టడాలకు బ్రేక్ పడుతుందోనని భయపడిన బిల్డర్లు.. ఇప్పుడు పనుల వేగాన్ని రెట్టింపు చేశారు. పగలు, రాత్రి అనే తేడా లేకుండా రాత్రింబవళ్లు యథేచ్ఛగా నిర్మాణ పనులను కొనసాగిస్తున్నారు. పగటిపూట లోపలి భాగంలో గుట్టు చప్పుడు కాకుండా పనులు చేస్తుండగా, రాత్రి వేళల్లో భారీ క్రేన్లు, జేసీబీలతో నాలా రూపురేఖలను మార్చేస్తున్నారు. చీకటి పడితే చాలు ఇక్కడ అక్రమ నిర్మాణాల జోరు పీక్ స్టేజ్ కి చేరుతోంది. అధికారులు కార్యాలయాలకే పరిమితం కావడంతో, బిల్డర్లకు లైసెన్స్ దొరికినట్లయిందని స్థానికులు ఆరోపిస్తున్నారు..

**నాడు అక్రమం.. నేడు సక్రమమా?**

ఈ నాలా ఆక్రమణల వ్యవహారంలో ఇరిగేషన్ శాఖలోని అసలు రంగు బయటపడింది. గతంలో ఇక్కడ అసిస్టెంట్ ఇంజనీర్ గా పనిచేసిన పరమేష్.. సదరు బిల్డర్లు నాలాను ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారని క్షేత్రస్థాయి పరిశీలనలో తేల్చారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్నందున ఎట్టిపరిస్థితుల్లోనూ వీరికి నిర్మాణ అనుమతులు ఇవ్వలేమని ఖరాకండిగా తిరస్కరించారు. కానీ, ఆ తర్వాత వచ్చిన ఏఈ మాత్రం రూల్స్ అన్నింటినీ తుంగలో తొక్కారు. లంచాల పర్వానికి తలొగ్గి, నాలా ఉనికిని దాచిపెడుతూ రాత్రికి రాత్రే అక్రమంగా జారీ చేయడం స్థానికంగా పెను సంచలనం సృష్టిస్తోంది. "నాడు పరమేష్ ఉన్నప్పుడు అక్రమమైన నాలా.. నేటి అధికారి రాగానే సక్రమంగా ఎలా మారింది? నాలా స్థలం ఏమైనా పక్కకు జరిగిందా? లేక అధికారుల జేబులు నిండాయా?" అని స్థానికులు కడిగిపారేస్తున్నారు.

**అక్రమ పర్మిషన్లు రద్దు చేయాలి..**
**హైడ్రా బుల్డోజర్లు దిగాల్సిందే!**

గత వర్షాకాలంలో వరదలతో తీవ్రంగా నష్టపోయిన జోడిమెట్ల ప్రాంతంలోని పలు కాలనీల వాసులు, బాధితులు నాడెం చెరువు నాలాపై కొనసాగుతున్న నిర్మాణాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నాలా ఆక్రమణలు, నీటి ప్రవాహ మార్గాల మళ్లింపు భవిష్యత్తులో ముంపు ముప్పును మరింత పెంచే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నాలా పరిధిలో నిర్మాణాలకు అనుమతులు ఎలా మంజూరయ్యాయనే దానిపై సమగ్ర విచారణ జరిపించాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు మంజూరైనట్లు తేలితే సంబంధిత ఎన్ ఓ సిలు, నిర్మాణ అనుమతులను తక్షణమే రద్దు చేయాలని కోరుతున్నారు. అనుమతుల జారీ ప్రక్రియలో అక్రమాలు జరిగినట్లు తేలితే బాధ్యులైన అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

**"నాలాలను ఆక్రమిస్తూ భారీ నిర్మాణాలు చేపడుతున్నా హైడ్రా ఎందుకు స్పందించడం లేదు..?**

పేదల ఇళ్ల విషయంలో వేగంగా చర్యలు తీసుకునే యంత్రాంగం.. ప్రజల భవిష్యత్తుకు ముప్పుగా మారే నాలా ఆక్రమణల విషయంలో ఎందుకు ఆలస్యం చేస్తోంది..?" అంటూ వరద బాధితులు ప్రశ్నిస్తున్నారు. ఇరిగేషన్ అధికారులు ఇప్పటికే ఈ వ్యవహారాన్ని పరిశీలించి, నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు ఉన్నట్లు తేలితే చర్యలు తీసుకుంటామని, అవసరమైతే అనుమతుల రద్దు కోసం హెచ్ఎండీఏకు లేఖ రాస్తామని ప్రకటించిన నేపథ్యంలో.. ఆ హామీని తక్షణమే అమలు చేయాలని బాధితులు కోరుతున్నారు. రాత్రింబవళ్లు నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పర్యటించి పనులను నిలిపివేయాలని, నాలా అసలు హద్దులను గుర్తించి ఆక్రమణలను తొలగించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలను అడ్డుకోకపోతే.. వరద బాధితులు, స్థానిక ప్రజలను సమీకరించి ఇరిగేషన్ కార్యాలయం ఎదుట నిరసన చేపడతామని బాధితులు హెచ్చరిస్తున్నారు. నాలాలను కాపాడి సహజ నీటి ప్రవాహ మార్గాలను పునరుద్ధరించే వరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేస్తున్నారు.




## డ్రామాలొద్దు.. పని చూసుకో త్రిష వరుస పోస్టులు

### ఉదయ్ నిధికి ఇన్ డైరెక్ట్ వార్నింగ్

**చెన్నై, మహా :** తమిళనాడు రాజకీయాల్లో ప్రకంపనలు రేపిన ఉదయనిధి స్టాలిన్ వ్యాఖ్యల వివాదం నేపథ్యంలో నటి త్రిష ఇన్‌స్టాగ్రామ్‌లో చేసిన పోస్టులు వైరల్‌గా మారాయి. ఉదయనిధి వ్యాఖ్యలపై ఆమె నేరుగా స్పందించకపోయినా.. వరుస పోస్టులతో పరోక్షంగా ఆయనకు సమాధానం ఇచ్చారా? అనే చర్చ మొదలైంది. తన అమ్మమ్మ 98వ పుట్టినరోజు వేడుకలకు సంబంధించిన ఫోటోలను త్రిష ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో పంచుకుంది. వాటితో పాటు కొన్ని సందేశాలను కూడా షేర్ చేసింది. "ఈ వయసులోనూ డ్రామాలు చేయడం ఏంటి? నీ పని నువ్వు చూసుకో.. డబ్బు సంపాదించుకో.. ప్రశాంతంగా ఉండు" అంటూ ఉన్న పోస్ట్‌ను పంచుకుంది. దానికి కనుబొమ్మ పైకెత్తిన ఎమోజీని జత చేసింది. మరో సందేశంలో "మీరు చేసే ప్రతి పనీ తిరిగి మీ దగ్గరకే వస్తుంది. మంచిగా ఉండండి.. మంచే చేయండి" అని ఉంది. "ఇకపై మీకు అన్నీ సవ్యంగా జరిగే అధ్యాయం మొదలైంది" అనే మరో సందేశాన్ని కూడా ఆమె పంచుకుంది. "రిస్క్ తీసుకునేవారే గెలుస్తారు" వంటి సందేశాలు కూడా ఉన్నాయి. "ఒకప్పుడు కోరుకున్న జీవితంతో ఇప్పుడు ఉక్కిరిబిక్కిరవడం ఎంత గొప్ప అదృష్టం" అంటూ మరో పోస్ట్‌ను త్రిష షేర్ చేసింది. అయితే ఈ పోస్టులన్నీ ఉదయనిధిని ఉద్దేశించేనా? అన్న దానిపై ఆమె స్పష్టత ఇవ్వలేదు. ఇటీవల కావేరీ జలాల అంశంపై తంజావూరులో జరిగిన ఆందోళన కార్యక్రమంలో ఉదయనిధి ప్రసంగించారు. ఈ సందర్భంగా త్రిష పేరుతో నినాదాలు రావడంతో ఆయన చేసిన వ్యాఖ్య వివాదాస్పదమైంది. దీనిపై రాజకీయంగా తీవ్ర విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో త్రిష తాజా పోస్టులు చర్చనీయాంశంగా మారాయి.



# ఔషాపూర్‌లో భారీ షెడ్డు నిర్మాణం...!

రాష్ట్ర రాజధాని హైదరాబాద్ చుట్టూ ఉన్న శివారు ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ వెంచర్లు, భారీ కమర్షియల్ నిర్మాణాల అనుమతుల వెనుక హెచ్ఎండీఏ ఉన్నతాధికారుల అవినీతి, అక్రమాలు, లోపాయికారీ ఒప్పందాలు శృతిమించిపోతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మేడ్చల్‌మల్కాజ్‌గిరి జిల్లా ఘట్‌కేసర్ మండలం ఔషాపూర్ గ్రామ పరిధిలో సాగుతున్న భారీ షెడ్డు ఉదంతమే పక్కా నిదర్శనంగా నిలుస్తోందని స్థానికులు పేర్కొంటున్నారు. పారదర్శకత కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన టీజీఐపాస్ సింగిల్ విండో విధానాన్ని సైతం కొందరు అధికారులు తమ సొంత లాభాల కోసం అస్త్రంగా మార్చుకుంటున్నారనే ఆరోపణలు బహిరంగంగా వ్యక్తమవుతున్నాయి. నిబంధనల ప్రకారం క్షేత్రస్థాయికి వెళ్లి ప్లాన్లను, సరిహద్దులను పరిశీలించాల్సిన హెచ్ఎండీఏ సిబ్బంది ఉన్నతాధికారులు.. ఆ బాధ్యతలను పూర్తిగా గాలికొదిలేసి ఏసీ గదులకే పరిమితమయ్యారనే విమర్శలు నిజమేనని స్పష్టమవుతోంది. క్షేత్రస్థాయిలో భూమి వాస్తవికతను కనీసం క్రాస్‌చెక్ చేయకుండా, కేవలం కాగితాలపై ఉన్న వివరాలను చూసి ఆఫీస్ టేబుళ్లపైనే గుడ్డిగా 'టెక్నికల్ అప్రూవల్స్' కానిచ్చేశారనే దందాకు ఈ కేడీఆర్ కన్వెన్షన్ కు సంబంధించిన అధికారిక పత్రాలే (Proc. No. MIC0200012143816) సజీవ సాక్ష్యంగా నిలుస్తున్నాయి. కోట్ల రూపాయల విలువైన కమర్షియల్ ప్రాజెక్టులకు ఇలా కళ్ళు మూసుకుని పర్మిషన్లు ఇవ్వడం వెనుక పెద్ద గూడుపుఠాణీ నడిచిందనే అనుమానాలు స్థానికంగా రేకెత్తుతున్నాయి.

**మహా, ఘట్‌కేసర్ /సిటీ బ్యూరో :**

మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లా ఘట్‌కేసర్ మండలం ఔషాపూర్ గ్రామంలోని సర్వే నెంబర్లు 308/ఇఇ, 309/అఅ లలో కేడీఆర్ కన్వెన్షన్ పేరుతో కొనసాగుతున్న బారీ షెడ్డు నిర్మాణానికి సంబంధించిన అనుమతులపై పలు సందేహాలు, తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి.

హెచ్ఎండీఏ జారీ చేసిన టెక్నికల్ అప్రూవల్ ప్రొసీడింగ్స్ (Proc. No. MIC0200012143816) లోని పాయింట్ నంబర్ 3 ని పరిశీలిస్తే, పర్యావరణానికి ఎటువంటి హాని కలిగించని "20 రూముల లోపు ఉండే హోటల్" నిర్మాణానికి గ్రీన్ కేటగిరీ కింద అనుమతులు జారీ చేశారు. కానీ, సదరు బిల్డర్ సమర్పించిన సైట్ ప్లాన్ మ్యాప్, క్షేత్రస్థాయిలో నిర్మిస్తున్న భారీ షెడ్డును చూస్తే అది పక్కా "ఫంక్షన్ హాల్ / మ్యారేజ్ హాల్" అని ఎవరికైనా అర్థమవుతుంది. పర్యావరణ నిబంధనల నుంచి, కఠినమైన పొల్యూషన్ సర్టిఫికేట్ల నుంచి తప్పించుకోవడానికే పత్రాల్లో దీన్ని "హోటల్"గా చూపించి, క్షేత్రస్థాయిలో మాత్రం భారీ కన్వెన్షన్ హాల్‌గా మార్చేస్తున్నారనే ఆరోపణలు స్థానికుల నుండి వినిపిస్తున్నాయి.

వాస్తవానికి, సదరు పత్రాల ప్రకారం హెచ్ఎండీఏ కేవలం డెవలప్‌మెంట్ ఛార్జీలు, ఇతర రుసుములు చెల్లించాలని సూచిస్తూ సదరు బిల్డర్‌కు ఒక సాంకేతిక లేఖ మాత్రమే జారీ చేసినట్లు తెలుస్తోంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం స్థానిక సంస్థల నుండి తుది అనుమతులు రావాల్సి ఉండగా.. అదే సమయంలో క్షేత్రస్థాయిలో మాత్రం ఎటువంటి సెట్‌బ్యాక్‌లు లేకుండా భారీ షెడ్డు నిర్మాణం ఇప్పటికే పూర్తికావస్తుండటం పలు అనుమానాలకు తావిస్తుంది. అసలు ఈ ప్రాజెక్టుకు 'ఫైనల్ బిల్డింగ్ పర్మిషన్' ఎప్పుడు మంజూరైంది, ఏ షరతులపై మంజూరైంది అనే అంశాలపై క్షేత్రస్థాయిలో హెచ్ఎండీఏ అధికారుల పర్యవేక్షణ పూర్తిగా కరువైందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**ఫైనల్ బిల్డింగ్ పర్మిషన్ లేకుండానే పనులు..!**

అందుబాటులో ఉన్న హెచ్ఎండీఏ పత్రాల ప్రకారం డెవలప్‌మెంట్ ఛార్జీలు, ఇతర రుసుములు చెల్లించాలని సూచిస్తూ ఒక సాంకేతిక లేఖ జారీ చేసినట్లు తెలుస్తోంది. అయితే ఈ లేఖనే తుది నిర్మాణ అనుమతిగా పరిగణించవచ్చా? లేక అనంతరం స్థానిక సంస్థ నుంచి మరిన్ని అనుమతులు పొందాల్సి ఉందా? అనే అంశంపై స్పష్టత అవసరం.

నిర్మాణ పనులు ప్రారంభించేందుకు అవసరమైన ఫైనల్ బిల్డింగ్ పర్మిషన్, వర్క్ పర్మిషన్ ఎప్పుడు మంజూరయ్యాయి? ఏ షరతులతో అనుమతులు ఇచ్చారు? అనే వివరాలు ప్రస్తుతం స్పష్టంగా తెలియడం లేదు. మరోవైపు క్షేత్రస్థాయిలో మాత్రం భారీ షెడ్డు నిర్మాణం పూర్తయ్యే దశకు చేరుకోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. తుది అనుమతుల వివరాలు వెల్లడించకుండానే నిర్మాణ పనులు ఎలా కొనసాగుతున్నాయనే ప్రశ్నలను స్థానికులు లేవనెత్తుతున్నారు.

**మచ్చుకైనా లేని సెట్‌బ్యాక్‌లు.. వంటగది కోసం మరో అక్రమ షెడ్డు..**

హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారి ఎన్‌హెచ్-163కు అత్యంత సమీపంలో ఈ భారీ షెడ్డు నిర్మాణం జరుగుతుండటంతో, జాతీయ రహదారి పరిధిలో నిర్మాణాలకు వర్తించే నిబంధనలు, రహదారి మార్జిన్‌కు సంబంధించిన గైడ్‌లైన్స్ ను పూర్తిగా గాలికొదిలేశారు. కేడీఆర్ కన్వెన్షన్ నిర్మాణంలో భవనం చుట్టూ వదలాల్సిన సెట్ బ్యాక్‌లు నిబంధనల మేరకు అస్సలు లేవని, ఖాళీ స్థలాన్ని పూర్తిగా ఆక్రమించి కడుతున్నారని స్థానికుల నుంచి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇంతటితో ఆగకుండా, నిర్మిస్తున్న ప్రధాన భారీ షెడ్డుకు ఆనుకుని వంటగది అవసరాల కోసం ఎలాంటి అనుమతులు లేకుండా, కనీసం ప్లాన్ లో కూడా చూపించకుండా మరో అదనపు షెడ్డును కూడా యథేచ్ఛగా నిర్మిస్తున్నారు. దీనిపై హెచ్ఎండీఏ, సంబంధిత స్థానిక సంస్థ అధికారులు తక్షణమే స్పందించి, క్షేత్రస్థాయిలో కొలతలు నిర్వహించి వాస్తవాలను వెల్లడించాలని అక్రమ షెడ్డును తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు.

**'టేబుల్ అప్రూవల్స్'పై అనుమానాలు ..?**

అనుమతుల దశలో ఒక విధమైన పత్రాలు.. క్షేత్రస్థాయిలో మరో విధమైన నిర్మాణం కనిపిస్తే, సంబంధిత శాఖల మధ్య సమన్వయం, పర్యవేక్షణపై సహజంగానే ప్రశ్నలు తలెత్తుతాయి. ఈ నేపథ్యంలో కేడీఆర్ కన్వెన్షన్ అనుమతుల ఫైల్‌ను ఉన్నతాధికారులు పూర్తిగా పరిశీలించి, దరఖాస్తు నుంచి ప్రస్తుత నిర్మాణం వరకు జరిగిన ప్రతి దశను బహిర్గతం చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అయితే హెచ్ఎండీఏ పత్రాల్లో భవిష్యత్తులో తలెత్తే భూవివాదాలు, న్యాయపరమైన వివాదాలకు సంస్థ బాధ్యత వహించదనే షరతులు ఉన్నాయన్న అంశాన్ని కూడా అధికారులు స్పష్టంగా వివరించాల్సిన అవసరం ఉంది. షరతులు విధించడం ఒకవైపు.. క్షేత్రస్థాయిలో వాటి అమలును పర్యవేక్షించడం మరోవైపు అని స్థానికులు పేర్కొంటున్నారు.

**ఓసీతో మాకు పనేంటి..?"**

నిర్మాణ నిబంధనలపై 'మహా' ప్రతినిధి హెచ్ఎండీఏ అసిస్టెంట్ ప్లానింగ్ ఆఫీసర్ రమేష్ చరణ్‌ను వివరణ కోరగా.. నిర్మాణం పూర్తయిన అనంతరం ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నప్పుడు పరిశీలిస్తామని తెలిపారు. అయితే నిర్మాణ దశలోనే అనుమతులు, ఆమోదిత ప్రణాళిక, సెట్ బ్యాక్‌లు తదితర నిబంధనలు అమలవుతున్నాయా లేదా పరిశీలించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులకు లేదా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. నిర్మాణం పూర్తయ్యే వరకు వేచి చూసే విధానం ఉంటే, నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం జరిగితే దాన్ని అడ్డుకునే వ్యవస్థ ఏది ? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. నిర్మాణం పూర్తయిన తర్వాత ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ దశలోనే పరిశీలన చేయడం కంటే, ప్రస్తుతం జరుగుతున్న నిర్మాణాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆమోదిత ప్రణాళికకు అనుగుణంగా ఉందా లేదా తేల్చాలని వారు కోరుతున్నారు.

**'హోటల్' వర్సెస్ 'కన్వెన్షన్ హాల్'పై స్పష్టత ఏది..?**

హెచ్ఎండీఏ పత్రాల్లో ఒకవైపు కన్వెన్షన్ సెంటర్, మరోవైపు 20 గదుల వరకు హోటల్ కేటగిరీ ప్రస్తావన ఉండటంతో ప్రాజెక్టు వాస్తవ స్వరూపంపై స్పష్టత అవసరమవుతోంది. అసలు దరఖాస్తు ఏ ఉద్దేశంతో చేసారు? ఏ కేటగిరీ కింద అనుమతులు కోరారు? తుది అనుమతులు ఏ కేటగిరీకి మంజూరయ్యాయి? నిర్మాణం కూడా అదే అనుమతులకు అనుగుణంగా ఉందా? అనే ప్రశ్నలకు అధికారులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.

**హెచ్ఎండీఏ షరతులు అమలయ్యాయా..?**

అందుబాటులో ఉన్న పత్రాల్లో 43.26 చదరపు మీటర్ల స్థలం 18 మీటర్ల రహదారి కోసం బదిలీ చేయడం, అభివృద్ధి రుసుములు, ఇతర ఫీజులు చెల్లించడం తదితర షరతులు ఉన్నట్లు తెలుస్తోంది. ఆ షరతులను పూర్తిగా అమలు చేశారా? సంబంధిత రుసుములు చెల్లించారా? రహదారి కోసం కేటాయించిన స్థలం వాస్తవంగా బదిలీ చేశారా? అనే అంశాలపై కూడా అధికారులు స్పష్టత ఇవ్వాల్సి ఉంది.



**తక్షణమే ఉన్నతస్థాయి విచారణ జరపాలి:**

ఔషాపూర్ కేడీఆర్ కన్వెన్షన్‌కు సంబంధించిన అనుమతుల ఫైల్, ఆమోదిత నిర్మాణ ప్రణాళిక, ఫైనల్ బిల్డింగ్ పర్మిషన్, ఫైర్ ఎన్‌ఓసీ, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్, సెట్‌బ్యాక్‌లు, పార్కింగ్, రహదారి మార్జిన్, హెచ్ఎండీఏ విధించిన షరతుల అమలు తదితర అంశాలపై సమగ్ర విచారణ జరపాలని స్థానికులు, పర్యావరణవేత్తలు కోరుతున్నారు. కన్వెన్షన్ సెంటర్ పేరుతో దరఖాస్తు చేసి హోటల్ కేటగిరీ ప్రస్తావన ఎందుకు వచ్చింది? తుది అనుమతులు లేకుండానే నిర్మాణం జరిగిందా? ఆమోదిత ప్రణాళికకు అనుగుణంగానే నిర్మాణం జరుగుతోందా? సెట్ బ్యాక్‌లు, పార్కింగ్ నిబంధనలు పాటిస్తున్నారా? అనే ప్రశ్నలకు హెచ్ఎండీఏ, స్థానిక సంస్థల అధికారులు స్పష్టమైన సమాధానం ఇవ్వాలని వారు డిమాండ్ చేస్తున్నారు.




## లలితా పీవీఎస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌కు ప్రతిష్టాత్మక ఏఎన్ఎన్ మహా అవార్డు

● విశేషసేవలకు అవార్డు అందుకున్న ఉమాశంకర్

**విజయవాడ, మహా :** వైద్యరంగంలో విశిష్ట సేవలు, అత్యున్నత వైద్య ప్రమాణాలు మరియు సమాజానికి అందిస్తున్న సేవలను గుర్తిస్తూ లలితా పీవీఎస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, గుంటూరును ఏఎన్ఎన్ మీడియా గ్రూప్ ప్రతిష్టాత్మకమైన ఏఎన్ఎన్ మహా అవార్డ్స్-2026కు ఎంపిక చేసింది. ఈ సందర్భంగా లలితా పీవీఎస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌కు చెందిన ప్రముఖ వైద్యులు డా. ఎస్. ఉమా శంకర్ ఈ ప్రతిష్టాత్మక పురస్కారాన్ని అందుకున్నారు. విజయవాడ తాజ్ వివంటాలో వైభవంగా జరిగిన హెల్త్ కేర్ అండ్ బిజినెస్ అవార్డ్స్ ఆంధ్రప్రదేశ్ ఎడిషన్ అవార్డుల కార్యక్రమంలో ఈ ప్రతిష్టాత్మక అవార్డును ప్రభుత్వ కార్పోరేషన్ ఛైర్మన్ దూండి రాకేష్, బిజెపి ప్రొటోకాల్ ఛైర్మన్ పాతూరి నాగభూషణం చేతులమీదుగా అందుకున్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎన్ మీడియా గ్రూప్ ఛైర్మన్ కంది శ్రీనివాసరెడ్డి, సీఈవో కంది రామచంద్రారెడ్డి, వివిధ రంగాల ప్రముఖులు పాల్గొన్నారు. ప్రముఖులు, ఆహుతుల హర్షధ్వనాల మధ్య ఈ అవార్డును విశిష్ట వైద్య అర్హతలు కలిగిన డా. ఉమా శంకర్ అందుకున్నారు. గుంటూరులో వైద్యరంగంలో ఆయన విశేష సేవలు అందిస్తున్నారు. ఏఎన్ఎన్ మీడియా గ్రూప్ మహా అవార్డ్స్-2026 - ఆంధ్రప్రదేశ్ ఎడిషన్ పేరిట నిర్వహించిన ఈ అవార్డ్స్‌లో వైద్య, వ్యాపార, సామాజిక రంగాల్లో ప్రతిభ కనబరుస్తున్న ప్రముఖులను, సంస్థలను సత్కరిస్తూ వారి సేవలను గౌరవిస్తోంది. వైద్యరంగంలో నైపుణ్యం, నాణ్యమైన వైద్యం, సేవాభావంకు గుర్తింపుగా లలితా పీవీఎస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌కు ఈ అవార్డు దక్కడం పట్ల ఆసుపత్రి వర్గాలు హర్షం వ్యక్తం చేశాయి. ఏఎన్ఎన్ మీడియా గ్రూప్ అందిస్తున్న ఈ ప్రతిష్టాత్మక పురస్కారం వైద్యరంగంలో లలితా పీవీఎస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ సేవలకు లభించిన గౌరవంగా నిలిచింది.




## కన్నమాల ఇవాన్ రాయల్ కు ఏఎన్ఎన్ మహా పురస్కారం

● తాజ్ వివంటాలో వేడుక

**విజయవాడ, మహా :** ఏఎన్ఎన్ మీడియా గ్రూప్ విజయవాడ వేదికగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఏఎన్ఎన్ మహా అవార్డ్స్ లో ఎనిమిదేళ్ళ కన్నమాల ఇవాన్ రాయెల్ ప్రతిభకు సత్కారం లభించింది. ఇటీవల ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ గుర్తింపును అధికారికంగా అందుకుని ఇవాన్ వావ్ అనిపించాడు. కరాటేలో అద్వితీయ ప్రతిభ కనబరిచి గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ సంస్థ నుంచి అధికారిక గోల్డ్ మెడల్ మరియు సర్టిఫికెట్ అందుకోవడంతో ఆయన పేరు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో నమోదైంది. చిన్న వయసులోనే అసాధారణ ప్రతిభ, క్రమశిక్షణ, పట్టుదలతో ఈ విజయాన్ని సాధించిన ఇవాన్ రాయెల్ ప్రయాణం ఎంతోమందికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది. . తెలుగు బాలుడు ప్రపంచ వేదికపై తన ముద్ర వేయడం ప్రతి తెలుగు కుటుంబానికి గర్వకారణమని ఏఎన్ఎన్ మీడియా గ్రూప్ విజయవాడ తాజ్ వివంటా వేదికగా నిర్వహించిన వేడుకలో వండర్ కిడ్‌ను సత్కరించారు. ఈ ప్రతిష్టాత్మక అవార్డును ప్రభుత్వ కార్పోరేషన్ ఛైర్మన్ దూండి రాకేష్, బిజెపి ప్రొటోకాల్ ఛైర్మన్ పాతూరి నాగభూషణం చేతులమీదుగా అందుకున్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎన్ మీడియా గ్రూప్ ఛైర్మన్ కంది శ్రీనివాసరెడ్డి, సీఈవో కంది రామచంద్రారెడ్డి, వివిధ రంగాల ప్రముఖులు పాల్గొన్నారు. ప్రముఖులు, ఆహుతుల హర్షధ్వనాల మధ్య ఈ అవార్డును తండ్రి కన్నమాల రాకేష్ వెంట రాగా ఇవాన్ రాయల్ అందుకున్నారు.




## ఉత్తమ శిశువైద్యులుగా విశాల్ షట్కార్ ఏఎన్ఎన్ మహా పురస్కారం

**విజయవాడ, మహా :** ప్రముఖ వైద్యులు, పిడియాట్రిక్స్ స్పెషలిస్ట్ విశాల్ షట్కర్ కు ఏఎన్ఎన్ మీడియా గ్రూప్ ఆ విభాగంలో ఉత్తమ డాక్టర్ పురస్కారాన్ని అందించింది. విజయవాడ తాజ్ వివంటాలో అంగరంగవైభవంగా జరిగిన ఏఎన్ఎన్ హెల్త్ కేర్ అండ్ బిజినెస్ అవార్డ్స్ కార్యక్రమంలో ఈ ప్రధానం జరిగింది. ఈ ప్రతిష్టాత్మక అవార్డును ప్రభుత్వ కార్పోరేషన్ ఛైర్మన్ దూండి రాకేష్, బిజెపి ప్రొటోకాల్ ఛైర్మన్ పాతూరి నాగభూషణం చేతులమీదుగా అందుకున్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎన్ మీడియా గ్రూప్ ఛైర్మన్ కంది శ్రీనివాసరెడ్డి, సీఈవో కంది రామచంద్రారెడ్డి, వివిధ రంగాల ప్రముఖులు పాల్గొన్నారు. ప్రముఖులు, ఆహుతుల హర్షధ్వనాల మధ్య ఈ అవార్డును విశిష్ట వైద్య అర్హతలు కలిగి విశేష సేవలందించిన విశాల్ అందుకున్నారు.




## బెస్ట్ ఫైనాన్షియల్ ప్లానర్ గా నరేష్ ఏఎన్ఎన్ మీడియా గ్రూప్ మహా పురస్కారం

**విజయవాడ, మహా:** బెస్ట్ ఫైనాన్షియల్ ప్లానర్‌గా నరేష్ మాలెపాటి ఏఎన్ఎన్ మీడియా గ్రూప్ ద్వారా మహా పురస్కారానికి ఎంపికయ్యారు. ప్రాణాలను కాపాడే దైవం డాక్టర్లు, బిజినెస్ లీడర్స్... సమాజానికి ఉపాధి ఇచ్చే సృష్టికర్తలు. ఆర్థిక వ్యవస్థను ముందుకు నడిపే శక్తి, ఈ రెండు రంగాలు కలిసి ఉన్నప్పుడే.. ఒక దేశం నిజమైన అభివృద్ధి దిశగా సాగుతుంది. ఏఎన్ఎన్ ఒక న్యూస్ నెట్‌వర్క్ మాత్రమే కాదు... ఒక బాధ్యత... ఒక వేదిక. అందుకే తెరవెనుక ఉన్న నిజమైన హీరోలను సత్కరించాలని నిర్ణయించింది. సేవచేస్తూ గుర్తింపు కోరుకోని వారికి ఏఎన్ఎన్ అవార్డ్స్‌తో పట్టాభిషేకం చేసింది. ఏఎన్ఎన్ మహా అవార్డ్స్ 2026 ఆంధ్రప్రదేశ్ వేడుకకు విజయవాడలోని తాజ్ వివంటా హోటల్ వేదికగా నిలిచింది. రాష్ట్ర ఆర్యవైశ్య కార్పోరేషన్ ఛైర్మన్ దూండి రాకేష్, బిజెపి స్టేట్ ప్రోగ్రామ్స్ అండ్ ప్రొటోకాల్ ఛైర్మన్ పాతూరి నాగభూషణం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అమ్మన్యూస్ నెట్‌వర్క్ ఛైర్మన్ కంది శ్రీనివాసరెడ్డి, ఏఎన్ఎన్ మీడియా గ్రూప్ సీఈవో, మహా పత్రిక ఎండి కంది రామచంద్రారెడ్డి, న్యూస్ ఎడిటర్ గడ్డం క్రిష్ణమూర్తి, ఏపీ ఇన్ ఛార్జి కిషోర్ రెడ్డి, బ్యూరో చీఫ్ రాఘవ, మహా పత్రిక నెట్ వర్క్ ఇన్ ఛార్జి కొత్తా శ్రీనివాసరావు, అసోసియేట్ ఎడిటర్ గడల నరసింహారావు తదితరులు వేడుకలో పాల్గొన్నారు. అవార్డుల వేడుక కన్నులపండుగగా జరగ్గా, స్ఫూర్తిదాయక విజేతలకు ముఖ్య అతిథులు బహుమతులు అందజేశారు.




## డాక్టర్ విజయ్ రాజేష్ కు బెస్ట్ డాక్టర్ అవార్డ్

● ఏఎన్ఎన్ మీడియా గ్రూప్ మహా పురస్కారం

విజయవాడ, మహా : ఏఎన్ఎన్ ప్రతిష్టాత్మక హెల్త్ కేర్ అండ్ బిజినెస్ అవార్డ్స్ లలో ప్రముఖ డాక్టర్ విజయ్ రాజేష్ కు బెస్ట్ డాక్టర్ అవార్డ్ లభించింది. సమిష్ట హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ నడిపిస్తూ వైద్యరంగంలో విశేష సేవలందిస్తూ ప్రత్యేక ఒరవడిని పాదుకొల్పిన డాక్టర్ విజయ్ రాజేష్ కు ఏఎన్ఎన్ మీడియా గ్రూప్ మహా పురస్కారం దక్కింది. ప్రాణాలను కాపాడే దైవం డాక్టర్లు, బిజినెస్ లీడర్స్... సమాజానికి ఉపాధి ఇచ్చే సృష్టికర్తలు. ఆర్థిక వ్యవస్థను ముందుకు నడిపే శక్తి, ఈ రెండు రంగాలు కలిసి ఉన్నప్పుడే.. ఒక దేశం నిజమైన అభివృద్ధి దిశగా సాగుతుంది. ఏఎన్ఎన్ ఒక న్యూస్ నెట్‌వర్క్ మాత్రమే కాదు... ఒక బాధ్యత... ఒక వేదిక. అందుకే తెరవెనుక ఉన్న నిజమైన హీరోలను సత్కరించాలని నిర్ణయించింది. సేవచేస్తూ గుర్తింపు కోరుకోని వారికి ఏఎన్ఎన్ అవార్డ్స్‌తో పట్టాభిషేకం చేసింది. ఏఎన్ఎన్ మహా అవార్డ్స్ 2026 ఆంధ్రప్రదేశ్ వేడుకకు విజయవాడలోని తాజ్ వివంటా హోటల్ వేదికగా నిలిచింది. రాష్ట్ర ఆర్యవైశ్య కార్పోరేషన్ ఛైర్మన్ దూండి రాకేష్, బిజెపి స్టేట్ ప్రోగ్రామ్స్ అండ్ ప్రొటోకాల్ ఛైర్మన్ పాతూరి నాగభూషణం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అమ్మన్యూస్ నెట్‌వర్క్ ఛైర్మన్ కంది శ్రీనివాసరెడ్డి, ఏఎన్ఎన్ మీడియా గ్రూప్ సీఈవో, మహా పత్రిక ఎండి కంది రామచంద్రారెడ్డి, న్యూస్ ఎడిటర్ గడ్డం క్రిష్ణమూర్తి, ఏపీ ఇన్ ఛార్జి కిషోర్ రెడ్డి, బ్యూరో చీఫ్ రాఘవ, మహా పత్రిక నెట్ వర్క్ ఇన్ ఛార్జి కొత్తా శ్రీనివాసరావు, అసోసియేట్ ఎడిటర్ గడల నరసింహారావు తదితరులు వేడుకలో పాల్గొన్నారు. అవార్డుల వేడుక కన్నులపండుగగా జరగ్గా, స్ఫూర్తిదాయక విజేతలకు ముఖ్య అతిథులు బహుమతులు అందజేశారు.




## వాసుదేవ కుందాకు ఏఎన్ఎన్ మహా పురస్కారం

● వైద్యరంగంలో విశేషసేవలు

విజయవాడ, మహా : మూడు దశాబ్దాలుగా వైద్య సేవారంగంలో రోగులకు అండదండగా నిలుస్తూ, సేవలందిస్తున్న ప్రభు మెడికల్స్ అధినేత వాసుదేవ కుందా కు ప్రతిష్టాత్మక ఏఎన్ఎన్ మీడియా గ్రూప్ మహా పురస్కారం దక్కింది. మూడు దశాబ్దాలలో పదివేలమందికి పైగా కష్టమర్లకు వైద్యసేవలు అందించి ఈ రంగంలో అంకితభావం చాటారు. 1963 నుండి ఒకేరంగంలో ఉంటూ రోగుల నమ్మకాన్ని, విశ్వసనీయతను సంపాదించారు. ప్రాణాలను కాపాడే దైవం డాక్టర్లు, బిజినెస్ లీడర్స్... సమాజానికి ఉపాధి ఇచ్చే సృష్టికర్తలు. ఆర్థిక వ్యవస్థను ముందుకు నడిపే శక్తి, ఈ రెండు రంగాలు కలిసి ఉన్నప్పుడే.. ఒక దేశం నిజమైన అభివృద్ధి దిశగా సాగుతుంది. ఏఎన్ఎన్ ఒక న్యూస్ నెట్‌వర్క్ మాత్రమే కాదు... ఒక బాధ్యత... ఒక వేదిక. అందుకే తెరవెనుక ఉన్న నిజమైన హీరోలను సత్కరించాలని నిర్ణయించింది. సేవచేస్తూ గుర్తింపు కోరుకోని వారికి ఏఎన్ఎన్ అవార్డ్స్‌తో పట్టాభిషేకం చేసింది. ఏఎన్ఎన్ మహా అవార్డ్స్ 2026 ఆంధ్రప్రదేశ్ వేడుకకు విజయవాడలోని తాజ్ వివంటా హోటల్ వేదికగా నిలిచింది. రాష్ట్ర ఆర్యవైశ్య కార్పోరేషన్ ఛైర్మన్ దూండి రాకేష్, బిజెపి స్టేట్ ప్రోగ్రామ్స్ అండ్ ప్రొటోకాల్ ఛైర్మన్ పాతూరి నాగభూషణం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అమ్మన్యూస్ నెట్‌వర్క్ ఛైర్మన్ కంది శ్రీనివాసరెడ్డి, ఏఎన్ఎన్ మీడియా గ్రూప్ సీఈవో, మహా పత్రిక ఎండి కంది రామచంద్రారెడ్డి, న్యూస్ ఎడిటర్ గడ్డం క్రిష్ణమూర్తి, ఏపీ ఇన్ ఛార్జి కిషోర్ రెడ్డి, బ్యూరో చీఫ్ రాఘవ, మహా పత్రిక నెట్ వర్క్ ఇన్ ఛార్జి కొత్తా శ్రీనివాసరావు, అసోసియేట్ ఎడిటర్ గడల నరసింహారావు తదితరులు వేడుకలో పాల్గొన్నారు. అవార్డుల వేడుక కన్నులపండుగగా జరగ్గా, స్ఫూర్తిదాయక విజేతలకు ముఖ్య అతిథులు బహుమతులు అందజేశారు.




## ఉత్తమ డెంటల్ డాక్టర్ గా హనుమంతరావు

● వైద్యరంగంలో విశేషసేవలకు ఏఎన్ఎన్ పురస్కారం

**విజయవాడ, మహా :** డెంటల్ విభాగంలో గత పద్దెనిమిది సంవత్సరాలుగా విశేషసేవలందిస్తున్న యాపిల్ డెంటల్ కేర్ అధినేత, మాస్టర్ ఆఫ్ డెంటల్ సర్జరీ డాక్టర్ తోట హనుమంతరావుకు ప్రతిష్టాత్మక ఏఎన్ఎన్ మీడియా గ్రూప్ ఉత్తమ డాక్టర్ అవార్డు దక్కింది. ప్రాణాలను కాపాడే దైవం డాక్టర్లు, బిజినెస్ లీడర్స్... సమాజానికి ఉపాధి ఇచ్చే సృష్టికర్తలు. ఆర్థిక వ్యవస్థను ముందుకు నడిపే శక్తి, ఈ రెండు రంగాలు కలిసి ఉన్నప్పుడే.. ఒక దేశం నిజమైన అభివృద్ధి దిశగా సాగుతుంది. ఏఎన్ఎన్ ఒక న్యూస్ నెట్‌వర్క్ మాత్రమే కాదు... ఒక బాధ్యత... ఒక వేదిక. అందుకే తెరవెనుక ఉన్న నిజమైన హీరోలను సత్కరించాలని నిర్ణయించింది. సేవచేస్తూ గుర్తింపు కోరుకోని వారికి ఏఎన్ఎన్ అవార్డ్స్‌తో పట్టాభిషేకం చేసింది. ఏఎన్ఎన్ మహా అవార్డ్స్ 2026 ఆంధ్రప్రదేశ్ వేడుకకు విజయవాడలోని తాజ్ వివంటా హోటల్ వేదికగా నిలిచింది. ఈ వేదికలో హనుమంతరావుకు ఉత్తమ డాక్టర్ పురస్కారం దక్కింది. డెంటల్ విభాగంలో ఆయన అందిస్తున్న అసమాన సేవలను గౌరవించింది. రాష్ట్ర ఆర్యవైశ్య కార్పోరేషన్ ఛైర్మన్ దూండి రాకేష్, బిజెపి స్టేట్ ప్రోగ్రామ్స్ అండ్ ప్రొటోకాల్ ఛైర్మన్ పాతూరి నాగభూషణం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అమ్మన్యూస్ నెట్‌వర్క్ ఛైర్మన్ కంది శ్రీనివాసరెడ్డి, ఏఎన్ఎన్ మీడియా గ్రూప్ సీఈవో, మహా పత్రిక ఎండి కంది రామచంద్రారెడ్డి, న్యూస్ ఎడిటర్ గడ్డం క్రిష్ణమూర్తి, ఏపీ ఇన్ ఛార్జి కిషోర్ రెడ్డి, బ్యూరో చీఫ్ రాఘవ, మహా పత్రిక నెట్ వర్క్ ఇన్ ఛార్జి కొత్తా శ్రీనివాసరావు, అసోసియేట్ ఎడిటర్ గడల నరసింహారావు తదితరులు వేడుకలో పాల్గొన్నారు. అవార్డుల వేడుక కన్నులపండుగగా జరగ్గా, స్ఫూర్తిదాయక విజేతలకు ముఖ్య అతిథులు బహుమతులు అందజేశారు.




## ఉత్తమ డాక్టర్ గా సునిల్ కుమార్

● వైద్యరంగంలో విశేషసేవలకు ఏఎన్ఎన్ పురస్కారం

● పిడియాట్రిషన్, డయాబెటాలజిస్ట్ గా సేవలు

**విజయవాడ, మహా** పిడియాట్రిషన్, డయాబెటాలజిస్ట్ గా విశేష సేవలందిస్తున్న డాక్టర్ సునిల్ కుమార్ యలదండికి ఏఎన్ఎన్ మీడియా గ్రూప్ ప్రతిష్టాత్మక పురస్కారం దక్కింది. ఏఎన్ఎన్ ఒక న్యూస్ నెట్‌వర్క్ మాత్రమే కాదు... ఒక బాధ్యత... ఒక వేదిక. అందుకే తెరవెనుక ఉన్న నిజమైన హీరోలను సత్కరించాలని నిర్ణయించింది. సేవచేస్తూ గుర్తింపు కోరుకోని వారికి ఏఎన్ఎన్ అవార్డ్స్‌తో పట్టాభిషేకం చేసింది. ఏఎన్ఎన్ మహా అవార్డ్స్ 2026 ఆంధ్రప్రదేశ్ వేడుకకు విజయవాడలోని తాజ్ వివంటా హోటల్ వేదికగా నిలిచింది. ఈ వేదికలో ఉత్తమ సేవలందించిన డాక్టర్ సునిల్ కుమార్ ప్రతిష్టాత్మక అవార్డును ఆహుతుల హర్షధ్వనాల మధ్య అందుకున్నారు. రాష్ట్ర ఆర్యవైశ్య కార్పోరేషన్ ఛైర్మన్ దూండి రాకేష్, బిజెపి స్టేట్ ప్రోగ్రామ్స్ అండ్ ప్రొటోకాల్ ఛైర్మన్ పాతూరి నాగభూషణం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అమ్మన్యూస్ నెట్‌వర్క్ ఛైర్మన్ కంది శ్రీనివాసరెడ్డి, ఏఎన్ఎన్ మీడియా గ్రూప్ సీఈవో, మహా పత్రిక ఎండి కంది రామచంద్రారెడ్డి, న్యూస్ ఎడిటర్ గడ్డం క్రిష్ణమూర్తి, ఏపీ ఇన్ ఛార్జి కిషోర్ రెడ్డి, బ్యూరో చీఫ్ రాఘవ, మహా పత్రిక నెట్ వర్క్ ఇన్ ఛార్జి కొత్తా శ్రీనివాసరావు, అసోసియేట్ ఎడిటర్ గడల నరసింహారావు తదితరులు వేడుకలో పాల్గొన్నారు. అవార్డుల వేడుక కన్నులపండుగగా జరగ్గా, స్ఫూర్తిదాయక విజేతలకు ముఖ్య అతిథులు బహుమతులు అందజేశారు.




## ప్రసన్నకుమార్, శిల్పలకు ఏఎన్ఎన్ మహా పురస్కారం

● వైద్యసేవారంగంలో ఉత్తమ సేవలు

● బెస్ట్ సోషల్ సర్వీస్ అవార్డ్

విజయవాడ, మహా : లారా ఆటిజం అండ్ చైల్డ్ డెవలప్ మెంట్ సెంటర్ సీఈవో, ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ శిల్ప సామాజికసేవలో భాగంగా అందిస్తున్న సేవలకు గాను ఏఎన్ఎన్ మీడియా గ్రూప్ బెస్ట్ సోషల్ సర్వీస్ అవార్డ్ కు ఎంపికచేసింది. కిమ్స్ ఐకాన్ హాస్పిటల్ ఛైర్మన్ గా, బ్రైట్ లైఫ్ ఛారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ డాక్టర్ ప్రసన్నకుమార్ కు ఏఎన్ఎన్ మీడియా గ్రూప్ ప్రతిష్టాత్మక సోషల్ సర్వీస్ అవార్డు దక్కింది. సేవచేస్తూ గుర్తింపు కోరుకోని వారికి ఏఎన్ఎన్ అవార్డ్స్‌తో పట్టాభిషేకం చేసింది. ఏఎన్ఎన్ మహా అవార్డ్స్ 2026 ఆంధ్రప్రదేశ్ వేడుకకు విజయవాడలోని తాజ్ వివంటా హోటల్ వేదికగా నిలిచింది. రాష్ట్ర ఆర్యవైశ్య కార్పోరేషన్ ఛైర్మన్ దూండి రాకేష్, బిజెపి స్టేట్ ప్రోగ్రామ్స్ అండ్ ప్రొటోకాల్ ఛైర్మన్ పాతూరి నాగభూషణం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అమ్మన్యూస్ నెట్‌వర్క్ ఛైర్మన్ కంది శ్రీనివాసరెడ్డి, ఏఎన్ఎన్ మీడియా గ్రూప్ సీఈవో, మహా పత్రిక ఎండి కంది రామచంద్రారెడ్డి, న్యూస్ ఎడిటర్ గడ్డం క్రిష్ణమూర్తి, ఏపీ ఇన్ ఛార్జి కిషోర్ రెడ్డి, బ్యూరో చీఫ్ రాఘవ, మహా పత్రిక నెట్ వర్క్ ఇన్ ఛార్జి కొత్తా శ్రీనివాసరావు, అసోసియేట్ ఎడిటర్ గడల నరసింహారావు తదితరులు వేడుకలో పాల్గొన్నారు. అవార్డుల వేడుక కన్నులపండుగగా జరగ్గా, స్ఫూర్తిదాయక విజేతలకు ముఖ్య అతిథులు బహుమతులు అందజేశారు.

# వెకేషన్ లుక్‌లో సాయి రమ్య పసుపులేటి సందడి

తెలుగు నటి, డిజిటల్ కంటెంట్ క్రియేటర్ సాయి రమ్య పసుపులేటి మరోసారి తన అందంతో అభిమానులను ఆకట్టుకున్నారు. ఇటీవల వెకేషన్‌లో భాగంగా సముద్ర తీరంలో దిగిన ఫొటోలను ఆమె సోషల్ మీడియాలో పంచుకున్నారు. తెల్లటి ఇసుక తీరంలో, ఎత్తైన కొబ్బరి చెట్ల మధ్య సేదతీరుతూ కనిపించిన రమ్య.. సింపుల్ అండ్ స్టైలిష్ లుక్‌తో ఆకట్టుకున్నారు. నల్లటి దుస్తులకు అనుగుణంగా స్కర్ట్‌ను జతచేసి, మెడలో షెల్ పెండెంట్, తలపై సన్‌గ్లాసెస్‌తో కనిపించారు. సహజమైన చిరునవ్వుతో ఆమె ఇచ్చిన పోజులు నెటిజన్ల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. సాయి రమ్య పసుపులేటి 2018లో విడుదలైన 'హుషారు' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమయ్యారు. ఆ తర్వాత వెబ్ సిరీస్‌లు, సినిమాల్లో నటిస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. 'బీఎఫ్ఎఫ్' వెబ్ సిరీస్ ద్వారా డిజిటల్ ప్రేక్షకులకు మరింత చేరువయ్యారు. 'మైల్స్ ఆఫ్ లవ్', 'కమిట్‌మెంట్' వంటి చిత్రాల్లోనూ నటించి మెప్పించారు. ఇటీవలి కాలంలో విభిన్న కథాంశాలతో తెరకెక్కిన చిత్రాల్లో భాగమవుతూ తన నటనా పరిధిని పెంచుకుంటున్నారు. 'గామి', 'మారుతీనగర్ సుబ్రమణ్యం', 'సోలో బాయ్' వంటి సినిమాల్లో కనిపించారు. సినిమాలతో పాటు సోషల్ మీడియాలోనూ యాక్టివ్‌గా ఉండే రమ్య.. తన వెకేషన్ ఫొటోలు, వ్యక్తిగత విశేషాలను అభిమానులతో పంచుకుంటుంటారు. ప్రస్తుతం ఆమె తాజా ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి.



# బడ్జెట్ కాదు.. కంటెంటే సినిమాకు అసలైన బలం

**హైదరాబాద్, మహా:** సినిమా భారీగా ఉండాలంటే కోట్లాది రూపాయలు ఖర్చు చేయాల్సిన అవసరం లేదని మెగాస్టార్ చిరంజీవి అన్నారు. సినిమాకు ఉన్న బడ్జెట్ దాని స్థాయిని నిర్ణయించదని, కథ, కంటెంట్‌నే సినిమా విజయాన్ని నిర్దేశిస్తాయని స్పష్టం చేశారు. బలమైన కథ, మంచి కంటెంట్ ఉంటే ప్రేక్షకులు సినిమా బడ్జెట్‌తో సంబంధం లేకుండా థియేటర్లకు వస్తారని దర్శకులకు సూచించారు.

**'కొరియన్ కనకరాజు' సక్సెస్ మీట్‌లో వ్యాఖ్యలు**

'కొరియన్ కనకరాజు' విజయోత్సవ కార్యక్రమానికి హాజరైన చిరంజీవి.. చిత్ర పరిశ్రమలో పెరుగుతున్న నిర్మాణ వ్యయం, భారీ బడ్జెట్లపై తన అభిప్రాయాలను వెల్లడించారు. కోట్లాది రూపాయలు ఖర్చు చేసినంత మాత్రాన సినిమా పెద్దదైపోదని అన్నారు. సినిమాను భారీగా చూపించాలనే ఉద్దేశంతో అవసరానికి మించి ఖర్చు చేయడం వల్ల నిర్మాతలపై ఆర్థిక భారం పెరుగుతుందని పేర్కొన్నారు.

కథలో విషయం ఉంటే.. పరిమిత బడ్జెట్‌తో రూపొందించిన సినిమా కూడా భారీ విజయాన్ని అందుకోవచ్చని చిరంజీవి అన్నారు. ప్రేక్షకులు సినిమా ఎంత ఖర్చుతో తీశారనే దానికంటే.. తెరపై కనిపించే కథ, భావోద్వేగం, వినోదం, పాత్రలు తమను ఎంతగా ఆకట్టుకున్నాయన్నదే చూస్తారని చెప్పారు.

**పరిమిత బడ్జెట్‌తో సినిమాలు తీయాలి**

చిత్ర పరిశ్రమ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ప్రతి దర్శకుడు పరిమిత బడ్జెట్‌లో సినిమాలు రూపొందించడం అలవాటు చేసుకోవాలని చిరంజీవి సూచించారు. నిర్మాతలు పెట్టే ప్రతి రూపాయికి తగిన విలువ తెరపై కనిపించేలా చూడాల్సిన బాధ్యత దర్శకులు, చిత్ర బృందంపై ఉందన్నారు. అవసరమైన చోట మాత్రమే ఖర్చు చేయాలని, కథకు అవసరం లేని హంగులు, ఆర్భాటాల కోసం నిర్మాతలపై అదనపు భారం మోపకూడదని సూచించారు. నిర్మాణ వ్యయం అదుపులో ఉంటే సినిమా విజయవంతమైనప్పుడు నిర్మాతకు, పరిశ్రమకు కూడా ఎక్కువ ప్రయోజనం ఉంటుందని పేర్కొన్నారు.

**నిర్మాతల పట్ల గౌరవం ఉండాలి**

సినిమా నిర్మాణానికి పెట్టుబడి పెట్టే నిర్మాతల పట్ల దర్శకత్వ శాఖకు ప్రత్యేక గౌరవం ఉండాలని చిరంజీవి అన్నారు. నిర్మాతలే సినిమాకు ప్రాణదాతలని పేర్కొంటూ.. వారి పట్ల దర్శకులకు భయం, భక్తి ఉండాలని వ్యాఖ్యానించారు.

నిర్మాత పెట్టే డబ్బు వెనుక ఎన్నో ఆశలు, బాధ్యతలు ఉంటాయని, ఆ పెట్టుబడిని జాగ్రత్తగా వినియోగించాల్సిన బాధ్యత దర్శకుడిపై ఉంటుందని చెప్పారు. సినిమా విజయంతో పాటు నిర్మాతకు ఆర్థికంగా న్యాయం జరిగేలా చిత్ర నిర్మాణం సాగాలని సూచించారు.



బడ్జెట్ పెరిగితే విజయం ఖాయం కాదు


ఇటీవలి కాలంలో భారీ బడ్జెట్ సినిమాల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో చిరంజీవి వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. నిర్మాణ వ్యయం పెరుగుతున్న కొద్దీ సినిమాపై అంచనాలు, వసూళ్ల ఒత్తిడి కూడా పెరుగుతుందని, అందుకే కథకు సరిపడే బడ్జెట్‌ను మాత్రమే కేటాయించడం మంచిదని ఆయన అభిప్రాయపడ్డారు.

"సినిమా ఎంత పెద్దదో దాని బడ్జెట్ చెప్పదు.. అందులోని కంటెంట్ చెబుతుంది" అనే చిరంజీవి వ్యాఖ్యలు ప్రస్తుతం టాలీవుడ్‌లో చర్చనీయాంశంగా మారాయి. నిర్మాతల ఆర్థిక ప్రయోజనాలను కాపాడుతూ, బలమైన కథలకు ప్రాధాన్యం ఇచ్చే దిశగా దర్శకులు ఆలోచించాల్సిన అవసరాన్ని ఆయన వ్యాఖ్యలు మరోసారి గుర్తుచేశాయి.

# జూనియర్ ఎన్టీఆర్‌కు భుజానికి శస్త్రచికిత్స

హైదరాబాద్: టాలీవుడ్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్ అభిమానులకు ఆందోళన కలిగించే వార్త వెలువడింది. భుజానికి తీవ్ర గాయం కావడంతో వైద్యుల సూచన మేరకు ఆయన శస్త్రచికిత్స చేయించుకోనున్నారు. హైదరాబాద్‌లోని ప్రముఖ కిమ్స్ ఆసుపత్రిలో రేపు ఎన్టీఆర్‌కు సర్జరీ నిర్వహించనున్నట్లు ఆయన కార్యాలయం అధికారికంగా వెల్లడించింది.ప్రస్తుతం నిపుణులైన వైద్యుల బృందం ఎన్టీఆర్‌కు చికిత్స అందిస్తోంది. శస్త్రచికిత్స అనంతరం ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటికప్పుడు వివరాలు వెల్లడిస్తామని కార్యాలయం తెలిపింది. ఈ విషయం తెలియడంతో అభిమానులు, సినీ ప్రముఖులు ఎన్టీఆర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నారు.





# తెలుగు ప్రేక్షకుల ప్రేమను ఎప్పటికీ మర్చిపోలేను

సూర్యహైదరాబాద్: కోట్ల విజయ్ భాస్కర్ రెడ్డి స్టేడియంలో జరిగిన 'విశ్వనాథ్ & సన్స్' ప్రీరిలీజ్ వేడుకలో కోలీవుడ్ స్టార్ భావోద్వేగంగా మాట్లాడారు. తెలుగు ప్రేక్షకులు గత 28 ఏళ్లుగా తనపై చూపిస్తున్న ప్రేమాభిమానాలను ఎప్పటికీ మర్చిపోలేనని అన్నారు. శివకుమార్ కుమారులైన తమను తెలుగు ప్రజలు సొంత కుటుంబ సభ్యుల్లా ఆదరించారని పేర్కొన్నారు.'గజినీ'లో సంజయ్ రామస్వామి పాత్రకు 20 ఏళ్ల క్రితం తెలుగు ప్రేక్షకులు అందించిన ఆదరణను గుర్తుచేసుకున్న సూర్య.. అదే తరహా వింటేజ్ మ్యాజిక్‌ను మళ్లీ చూపించాలనే ఉద్దేశంతో దర్శకుడు వెంకీ అట్లూరి, నిర్మాత నాగవంశీ ఈ చిత్రాన్ని రూపొందించారని తెలిపారు. సినిమా షూటింగ్ కోసం హైదరాబాద్‌లో ఆరు నెలలు గడిపిన అనుభవం తన జీవితంలో ప్రత్యేకంగా నిలిచిపోతుందని చెప్పారు.దర్శకుడు వెంకీ అట్లూరి కథ, రచనపై సూర్య ప్రశంసలు కురిపించారు. ఆయనతో భవిష్యత్‌లో మరిన్ని సినిమాలు చేయాలని ఉందన్నారు. 'సూర్య సన్నాఫ్ కృష్ణన్'కు తెలుగు ప్రేక్షకులు చూపించిన ప్రేమనే ఆగస్టు 14న విడుదల కానున్న 'విశ్వనాథ్ & సన్స్'కు కూడా అందించాలని సూర్య కోరారు.

EDITOR, PRINTER,PUBLISHER AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, PRINTED AT 19-12-458, BAIRAGIPATTEDA, TIRUPATHI - 517501, A.P., REGD NO : APTEL/2014/58382. PH NO : 6300992296, Email : mahapathrika2003@gmail.com. PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. Corporate Office : 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana, IN - 500034